నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 18
డిసెంబర్ 2025

గ్యారెత్ విన్ ఓవెన్ తో కలిసి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న వెదిరె మేఘా రెడ్డి

మునుగోడు డిసెంబర్ 17 (నినాదం) హైదరాబాద్ లోని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్ తన నివాసంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల సందర్భంగా, తన ఆహ్వానం మేరకు వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి పాల్గొనడం జరగింది. ఈ సందర్భంగా బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్,గ్యారెన్ విన్ ఓవెన్ కి, దేశ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి

- ప్రజల సహకారంతోనే సజావుగా పోలింగ్

- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):
జిల్లాలో నిర్వహించిన రెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల మూడో దశ పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మూడో దశలో భాగంగా కాటారం, మహాదేవ్‌పూర్, మహముత్తారం, మల్హార్‌రావు మండలాల్లో పోలింగ్ నిర్వహించగా, ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు దశలవారీగా ఓటింగ్ శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. మూడో దశలో మొత్తం సగటు 84.02 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. కాటారంలో 82.28, మహదేవపూర్ లో 84.38, మహా ముత్తారంలో 86.42, మల్హార్ లో 83.80 పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

డివిజన్ మండలాలకు కరెంటు బంద్

మిర్యాలగూడ డిసెంబర్ 17 (నినాదం): మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని కొన్ని విద్యుత్ నిలుపుదల చేయటం జరుగుతుందని మిర్యాలగూడ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి తెలిపారు. గురువారం రోజు మిర్యాలగూడ 220 కె.వి సబ్స్టేషన్లో స్టేషన్ ల్ మెయింటెనెన్స్ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు బందు చేయడం జరుగుతున్నది . మిర్యాలగూడ టౌన్ వన్, టౌన్ టు, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి, ఈ మండలాలకు సంబంధించిన 33 కె.వి / 11 కెవి సబ్స్టేషన్లకు కరెంటు ఉండదు కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరుచున్నాము.. ఈ కార్యక్రమంలో ఏడిఈ రవికుమార్, ఏఈలు టౌన్ టు, రవీందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్, అమర్ సింగ్, బాలు, నవీన్ రెడ్డి తదితరులున్నారు

గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా...

-త్రిపురవరం గ్రామ సర్పంచ్ మాదాసు జ్యోతి...

కోదాడ /నినాదం: అనంతగిరి మండలం, త్రిపురవరం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామానికి సేవ చేయాలని లక్ష్యంతో హైదరాబాదులో ఉద్యోగం కాదని వచ్చామని తెలిపారు. పార్టీలకు అతీతంగా భారీ మెజార్టీని ఇచ్చారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికై సేవలను అందిస్తామన్నారు. ప్రతి సమస్యను త్వరితగతనీ పరిష్కరిస్తామన్నారు. గ్రామాన్ని అభివృద్ధిలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నామని ఆ ప్రణాళికను అమలు చేస్తామన్నారు...

ప్రశాంతంగా ముగిసిన జిపి ఎన్నికలు

చింతపల్లి, డిసెంబర్ 17 (నినాదం) మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రం సర్పంచ్ గా కాసారపు శ్వేతా శ్రీనివాస్, వింజమూరు సర్పంచిగా యాచారం యాదయ్య గౌడ్ , తిరుమలాపురం సర్పంచ్ గా ఉజ్జిని కిషన్ రావు, గడిగౌరారం సర్పంచిగా ఉజ్జిని హేమలత నరేందర్ రావు, హెూమంతలపల్లి సర్పంచ్ గా వంగాల స్రవంతి రమేష్, ఎం మల్లేపల్లి సర్పంచిగా ముద్దం మల్లేష్, సాయి రెడ్డి గూడెం సర్పంచ్గా గండటి వెంకటయ్య, మదనాపురం సర్పంచ్ గా జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, గోడకొండ్ల సర్పంచిగా కాశగోని వెంకటయ్య, నిలవలపల్లి గ్రామ సర్పంచిగా ఆవుల నాగేశ్వరి మల్లయ్య, అనాజిపురం గ్రామ సర్పంచ్ గా ప్రేమలత మొగులయ్య, తీదేడు గ్రామ సర్పంచిగా ఉల్పాల స్వప్న శేఖర్ రెడ్డి, హరిజన పురం సర్పంచ్ గా రామకృష్ణ, రాయనీ గూడెం సర్పంచిగా హరికృష్ణ, చాకలి సేరుపల్లి సర్పంచిగా మాచర్ల శ్రీశైలం, కురుమ పల్లి సర్పంచిగా కట్ట మహేష్, కిష్టారాయన పల్లి సర్పంచ్ గా గొడ్డేటి రమేష్, ఉప్పరపల్లి సర్పంచిగా మెండే వెంకటయ్య, కురుమేడు సర్పంచిగా కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య, నసర్లపల్లి సర్పంచిగా పంబలి మాలతి వెంకటయ్య, తదితరులు ఈ ఎన్నికల్లో గెలుపొందారు.

ఒక్క ఓటుతో విజయం సాధించిన బైరెడ్డి రమణారెడ్డి

జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం) బుధవారం జరిగిన మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి పాతర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఒక్క ఓటుతో గెలుపొందారు. అలాగే జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు సంపెల్లి సంపత్రావు శాయంపేట నుండి పోటీ చేయగా సమీప అభ్యర్థి సురేందర్రావు చేతుల్లో ఓటమిపాలయ్యారు. బండి సంజయ్ వర్గానికి చెందిన ఇద్దరు బిజెపి నేతల్లో ఒకరు ఒక ఓటుతో గెలిస్తే మరొకరు ఓటమి చెందారు.

స్థానిక పోరులో త్రిముఖ పోటీ..

ఆసక్తి కలిగించిన ఎన్నికల ఫలితాలు

సత్తా చాటిన ఈటల వర్గం

జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం):
హుజురాబాద్ నియోజకవర్గంలో మూడో విడత ఎన్నికల్లో భాగంగా జమ్మికుంట ఇల్లందకుంట మండల కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ మధ్యాహ్న సమయం వరకు ఊపు అందుకుంది. జమ్మికుంట మండల కేంద్రంలో 82.1% పోలింగ్ నమోదు కాగా ఇల్లందకుంట మండల కేంద్రంలో 85.35% పోలింగ్ నమోదయిందిజమ్మికుంట మండలం అంకుసాపూర్ సర్పంచ్ గా బిజెపి పార్టీకి చెందిన కౌడి కుమారస్వామి, బిజిగిరీషరీఫ్ సర్పంచిగా రాచపల్లి వనజ(టిఆర్ఎస్) గండ్రపల్లి సర్పంచ్ గా తోట కవిత.. (టిఆర్ఎస్) జగ్గయ్యపల్లి సర్పంచిగా గట్టు హేమలత(బిజెపి)మాచనపల్లి సర్పంచిగా పర్లపల్లి విజయ్.. (కాంగ్రెస్) మడిపల్లి సర్పంచ్ గా పసుల తిరుమల(కాంగ్రెస్) నాగారం సర్పంచుగా కటకం మమత(.. కాంగ్రెస్)నాగంపేట్ సర్పంచిగాకప్పల పోచయ్య(బిజెపి)నగురం సర్పంచిగా కవ్వంపల్లి సంపత్..(స్వతంత్ర అభ్యర్థి)పాపయ్యపల్లి సర్పంచ్ గా అబ్బరగొండ నిర్మల (..బిజెపి)పాపక్కపల్లి సర్పంచిగా గాజినేని లక్ష్మి.(. బిజెపి)పెద్దంపల్లి సర్పంచిగా ఎగిత పద్మ .(.బి ఆర్ ఎస్)సైదాబాద్ సర్పంచిగా రాజారాం.(. స్వతంత్ర అభ్యర్థి)రాసపల్లి కోమల(శంభునిపల్లి) శాయంపేట సర్పంచ్ గా మడికొండ సురేందర్రావు (..టిఆర్ఎస్) తనుగుల సర్పంచిగా జక్కే కిరణ్ ..(కాంగ్రెస్)వావిలాల సర్పంచ్ గా కొండా అర్జున్..(టిఆర్ఎస్ రెబల్)వెంకటేశ్వర్లపల్లి సర్పంచిగా పోల్సాని వినోద(..టిఆర్ఎస్)విలాసాగర్ సర్పంచిగాగరికంటి శ్రీకాంత్(శ్రీధర్) బిజెపి పార్టీ నుండి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఇల్లందకుంట మండల కేంద్రం 18 గ్రామపంచాయతీలకు గాను భోగంపాడు గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా 17 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. సర్పంచులుగా(బోగంపాడు) ఏలేటి నిర్మల.. కాంగ్రెస్(బుజునూర్) చర్లపల్లి శ్రీనివాస్. టిఆర్ఎస్(చిన్నకోమటిపల్లి).. మూడేళ్ల కుమారస్వామి.. స్వతంత్ర(ఇల్లందకుంట) (గడ్డివానిపల్లి).. గడ్డి శ్రీనివాస్. కాంగ్రెస్(కనగర్తి) రామంచ సంపత్.. బిజెపి లక్ష్మాజిపల్లి.. ముష్కే రేణుక కాంగ్రెస్(మల్యాల) కోరఖండ్ల స్వరూప కాంగ్రెస్ (మల్లన్నపల్లి) పసునూటి శ్రీనివాస్ కాంగ్రెస్ (పాతర్లపల్లి) బైరెడ్డి వెంకటరమణారెడ్డి బిజెపి(రాచపల్లి) బుస అశోక్ టిఆర్ఎస్ (సీతంపేట్) బక్కతట్ల లక్ష్మి కాంగ్రెస్(సిరిసేడు) రేణిగుంట్ల శ్యామల కుమార్ బిజెపి(శ్రీరాములపల్లి) గుత్తికొండ రమ్య కాంగ్రెస్(టేకుర్తి) టీవీ శ్రీనివాస్ బిజెపి(వాగొడ్డు రామన్నపల్లి) చింతం శ్రీలత బి ఆర్ ఎస్ (వంతడుపుల) సప్పి మాధవి స్వతంత్రంమర్రివానిపల్లి.. మర్రి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు.

వెల్గటూర్ లో బండమీది కవిత గోపి ఘన విజయం

వెల్గటూర్,డిసెంబర్17 (నినాదం న్యూస్): మండలంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అనూహ్య తీర్పులు ఇచ్చారు.వెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి బందెల మౌనిక ఉదయ్ పై మరో అభ్యర్థి బండమీది కవిత గోపి 42 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు.ఈ గెలుపు మండలంలోనే అనూహ్య గెలుపు.కచ్చితంగా విజయం సాధిస్తాడనుకున్న కాంగ్రెస్ అభ్యర్థి అనూహ్యంగా పరాజయం పాలవడం నిజంగా విస్మయమే.అలాగే పాశిగామ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి కాంద్రపు శిరీష(మహేష్) 151 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం మరో విశేషం.

బిల్లా నాయక్ తండ యువకుడి అరుదైన ఘనత

రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ సాధించిన మాలోతు రామ్మోహన్

నల్లబెల్లి, డిసెంబర్ 17(నినాదం):
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో బిల్లా నాయక్ తండకు చెందిన యువ పరిశోధకుడు మాలోతు రామ్మోహన్ రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీని విజయ వంతంగా పూర్తి చేసి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.క్యాన్సర్‌పై చేసిన పరిశోధనలో భాగంగా క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా కొత్త థయాజోల్ టెట్రాహైడ్రో పైరిడిన్, నికోటినమైడ్, థయాజోల్-టెట్రాహైడ్రోపైరిడిన్- పైరిడిన్ అనలాగ్‌ల రూపకల్పన, సంశ్లేషణ,మాలిక్యులర్ డాకింగ్పై, లోతైన అధ్యయనం చేశారు. ఈ పరిశోధనకు శాస్త్రీయ వర్గాల్లో ప్రశంసలు లభిస్తున్నాయి.ఈ పరిశోధనను ప్రొఫెసర్ గంగాధర్ థలారి మార్గదర్శకత్వంలో, ఉస్మానియావిశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని రసాయనశాస్త్ర విభాగంలో పూర్తి చేశారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం 2025 డిసెంబర్ 6న విడుదల చేసిన ప్రెస్‌నోట్‌ప్రకారం, వివిధ విభాగాలకు చెందిన పలువురు పరిశోధకులతో పాటు మాలోతూన్ పీహెచ్‌డీ డిగ్రీకి అర్హత సాధించారు.కుటుంబ సభ్యుల సహకారం,నిరంతర కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం గ్రామీణ ప్రాంత యువతకుస్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వెంకట్రావు పల్లి సర్పంచ్‌గా పత్తి అనిత కృష్ణారెడ్డి

జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం) :
హుజరాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పత్తి అనిత కృష్ణారెడ్డి భారీమెజార్టీతో గెలిచారు. బుధవారం వెల్లడించిన ఫలితాలలో పత్తి అనిత కృష్ణారెడ్డి కి 553 ఓట్లు రాగా సమీప అభ్యర్థి కె దేవమ్మ విజేందర్ రెడ్డి కి 351 కు వచ్చాయని 281 ఓట్ల భారీ మెజార్టీతో అనిత కృష్ణారెడ్డి గెలుపొందారు.

పత్తి అనిత కృష్ణారెడ్డి కి ఘన సన్మానం

వెంకట్రావుపల్లి సర్పంచ్ గా గెలుపొందిన పత్తి అనిత కృష్ణారెడ్డి నీ జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ జిల్లా నాయకులు సాయిని రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనితా కృష్ణారెడ్డి ఓటమికి చాలా రకాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపి భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందని ఈ సందర్భంగా వెంకట్రావుపల్లి గ్రామస్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మపురి మండల సర్పంచులు వీరే

ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 17 (నినాదం)
మూడోవిడత పంచాయతీ ఎన్నికల్లో ధర్మపురి మండలంలో గెలుపొందిన అభ్యర్థుల జాబితా గ్రామాల వారీగా

1) గాదె పల్లి - అల్పాట్ల సురేష్
2) ఆక్సాయిపల్లి- ఏదుల మహేష్
3) దుబ్బల గూడెం- దత్తూరి రమ
4) దమ్మన్నపేట- దండవేణి సత్తవ్వ
5) కమలాపూర్- కుమ్మరి తిరుపతి
6) కొసునూరు పల్లె- ఎనం రమాదేవి
7) తుమ్మేనాల - తౌటు జగదీష్
8) రామయ్య పల్లె - కనుకుంట్ల రవీందర్ రెడ్డి
9) రాజారం - జల్ల బుచ్చన్న
10) గోవిందు పల్లె - రాజారపు లలిత
11) నేరెళ్ల - కాసారపు బాల గౌడ్
12) తిమ్మాపూర్ - నలమాసు పుష్పలత
13) దొంతపూర్ - సుద్దాల స్వరూప
14) బూరుగుపల్లె - గుర్రపు రేఖ
15) రాయపట్నం - రా0దేని మొగిలి
16) మగ్గిడి - పత్తిలత
17) నాగారం - చిరుముల లక్ష్మణ్
18) ఆరేపల్లి- గుగ్గిళ్ళ మధుకర్
19) తీగల ధర్మారం -పందిరి అశోక్
20) బుద్దేశ్ పల్లి - రేణు బుచ్చమ్మ
21) పెద్ద నక్కలపేట - నల్ల మల్లవ్వ
22) జైన - గడ్డి లక్ష్మి
23) బోదరి నక్కల గూడెం -గోపు రాజన్న
24) దోనూర్ - దాసరి పురుషోత్తం (ఏకగ్రీవం)
25) నరసయ్య పల్లె - పోతంశెట్టి నరసయ్య

మామిడాలపల్లి సర్పంచ్ గా శ్రీరామోజు చంద్రమౌళి ఘన విజయం

కరీంనగర్, డిసెంబర్ 17(నినాదం):వీణవంక మండలంలోని మామిడాలపల్లి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీరామోజు చంద్రమౌళి ఘనవిజయం సాధించారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ పదవికి ఏకంగా పదిమంది పోటీ పడటంతో పోరు ఉత్కంఠగా సాగింది.బలహీన వర్గాల అభ్యర్థి గా ఎన్నికల లో నిలబడగా బిసి, ఎస్సి, మైనారిటీ వర్గాలు ఆదరించి మంచి మెజారిటీ ఇచ్చారు. దీనితో ఉన్నత వర్గాలు కంగుతిన్నారు. చివరకు ఓట్ల లెక్కింపులో చంద్రమౌళి తన సమీప ప్రత్యర్థి గాదె రమణ రెడ్డి పై భారీ మెజారిటీ తో గెలుపొందారు.దీనితో గ్రామం లో సంబరాలు మీదలైనవి, అన్ని వర్గాలు కొత్త సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపసర్పంచిగా దొంతర వేన రమేష్ యాదవ్

జమ్మికుంట, డిసెంబర్ 17 (నినాదం) : జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా దొంతరవేన రమేష్ యాదవ్ మూడోసారి ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. గతంలో రెండు సార్లు ఉపసర్పంచిగా పనిచేసిన రమేష్ యాదవ్ బుధవారం జరిగిన స్థానిక ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా గెలిచి ఉపసర్పంచిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ఆశీస్సులతో ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడడం సంతోషంగా ఉందన్నారు.

విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భూక్యా జానకి

మరిపెడ డిసెంబర్ 17 (నినాదం న్యూస్):
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండ గ్రామపంచాయతీ సర్పంచ్ గాకాంగ్రెస్ పార్టీ బలపరిచిన భూక్యా జానకి రాములు నాయక్ విజయంసాధించారు.తండా ప్రజలు ఏకమై జానకి రాములు నాయకులు భారీ మెజార్టీతోగెలిపించారు.ఈ గెలుపులో కీలక పాత్ర వహించిన ధరావత్ నెహ్రూ నాయక్,భరత్ నాయక్,రవి, నాగ, యువకులు గెలుపులో కీలక పాత్ర వహించారు.

అభివృద్ధికి పట్టం కట్టిన బాల్య తండా ప్రజలు

డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 17(నినాదం న్యూస్): బాల్య తండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి పరుగులు పెట్టించిన రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు జరుపుల కాలు నాయక్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా భారీ ఘనవిజయం సాధించారు.ఊరు మారిన,పేరు మారిన,జిల్లా మారినా,జరుపుల కాలు నాయక్ గెలుపు మారదు, గెలుపు గెలుపే,తండా ప్రజలు ఏకమై ప్రజా సేవకుడుని గెలిపించుకున్నారు. సంబరాలతో మారు మోగిన మహబూబాద్ జిల్లా,డోర్నకల్ నియోజకవర్గం,మరిపెడ మండలం బాల్యతండ గ్రామపంచాయతీ,ప్రజా బలంతో గెలుపొందారు.

నా రెడ్డి కవిత దే గెలుపు

డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 17(నినాదం న్యూస్):
నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గాలి వారిగూడెం గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఘన విజయంసాధించారు.నిత్యం వెన్నంటే ఉంటూ గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలుతెలియజేశారు.గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని తెలిపారు.గాలివారిగూడెం గ్రామంలో మారుమోగిన మాజీ సీఎం కెసిఆర్ నామస్మరణం, ఓరెత్తిన గ్రామ ప్రజల సంబరాలు.

ఎల్లంపేట బీఆర్ఎస్ కంచుకోట

- సర్పంచ్ గా గెలుపొందిన గండి రాధమ్మ

డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 17(నినాదం న్యూస్) మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీల సర్పంచ్ అభ్యర్థి గండి రాధమ్మ విజయకేతనం ఎగురవేశారు. సంబరాల్లో మునిగిపోయిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్త లు, డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అభివృద్ధి పథకాలే గెలుపునిచ్చాయి...

మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచుల హవాలి

మహాదేవపూర్ డిసెంబర్ 17,(నినాదం):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్‌మండలంలో 18 గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల హవానసాగింది. మండలంలో బొమ్మపూర్ గ్రామ సర్పంచ్ అభ్యరిగా చీర్ల చంద్రశేఖర్‌కాంగ్రెస్,సూరారం మేకల శంకరమ్మ కాంగ్రెస్, రాపల్లి కోట కట్లగట్టయ్యకాంగ్రెస్, బెగులూర్ ఆకుల రాజయ్య కాంగ్రెస్, కుదురుపల్లి చల్లాసమ్మిరెడ్డి కాంగ్రెస్, ఎడపల్లి మోతే నీలా రాణికాంగ్రెస్, పెద్దంపేటబీసుల లావణ్య, మద్దులపల్లి వేల్పుల సరిత,మెట్టుపల్లి వెన్నపురెడ్డిసంజీవరెడ్డి, ఎనకపల్లి పర్శబోయిన నిర్మల, పలుగుల గారే విజయలక్ష్మి,చెంద్రుపల్లి గురుసింగబాబులు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు. అంబటిపల్లి లో స్వతంత్ర అభ్యర్థిగా లావణ్య గెలిచింది.

తెలంగాణ సంప్రదాయ రీతిలో పచ్చని వాతావరణంలో గ్రీన్ పోలింగ్ కేంద్రం

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

కాగజ్ నగర్ డిసెంబర్ 17 (నినాదం):
3వ విడత ఎన్నికలలో భాగంగా కొమురం భీమ్ జిల్లాలోని అంకుశాపూర్, కోసిని గ్రామపంచాయతీలలో తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా గ్రీన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జరిగిన 3వ విడత ఎన్నికలలో భాగంగా అంకుసాపూర్, కోసిని గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా నీటి కుండలు, సాంప్రదాయ అలంకరణలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి ఫలితాల వెల్లడి తరువాత ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. గ్రీన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బృందాన్ని అభినందించారు.